

"అయితే నేను దొంగరాముణ్ణి!!"

# ఔదార్యం

**ఆచంట గోపాలకృష్ణ**

భారతదేశాన్నంతా ఏకచ్ఛత్రంగా పాలించాలనే తలంపుతో అక్బరు రాజపుత్రులపై దండయాత్రలు సాగించాడు. ప్రతాప్‌సింహుడు తప్ప మిగతావారంతా అక్బర్‌కి సామంతులైనారు. ప్రతాప్‌సింహునికూడా ఎల్లాగయినా సామంతునిగా చేసుకోవాలని ప్రయత్నించి అక్బరు విఫలుడైనాడు. ప్రతాప్‌సింహుని నాయకత్వంక్రింద కొంతమంది రాజపుత్రులు అక్బర్‌పై యుద్ధం ప్రకటించారు. అసంఖ్యాకమైన సేనలతో అక్బర్ యుద్ధభూమిలో ప్రవేశించాడు. రణధీరసింహుడు ప్రతాప్‌సింహునికి కుడిభుజం వంటివాడు. అంతకు నెల క్రితమే ప్రేమించి పెళ్లాడిన తారాదేవిచే రక్తచందనాన్ని దిద్దించుకొని అక్బర్ సేనలపై కురికాడు.

రణధీరునిపై కుప్పలుకుప్పలుగా వచ్చి పడ్డారు మొగలాయీల సైనికులు. అజేయుడైన రణధీరుడు ఉత్సాహంతో యుద్ధం చేస్తు

స్నాడు అతని గుఱ్ఱం చనిపోయే పరిస్థితిలో ఉన్నది యింతలో ఏమరుపాటుగా అతన్ని బంధించి అక్బరు వద్దకు హాజరుపరచారు సైనికులు

రణధీర్ బంధితుడైనాడన్న వార్తవిని రాజపుత్రవీరులుఆవేశంతో చిందులు త్రొక్కారు తారాదేవి నిలువునా కూలిపోయింది అక్బర్ రాయబారిని పంపాడు "ప్రతాప్ సింహుడు సామంతుడైతే రణధీర్ విడుదలౌతాడు లేదా అతనికి మరణదండన తప్పదు" అని అక్బర్ సేనాని ప్రదీప్ తనగుడారంలో విచారంగా కూర్చుని ఆలోచిస్తున్నాడు భర్త ఆవిధంగా విచారంగా ఉండటం సలీమా గమనించింది

"మీరు ఎందుకు విచారపడుతున్నారో కారణం తెలుసుకోవచ్చునా?" అని అడిగింది సలీమా

"తెల్లవారితే రణధీర్ వధించబడతాడు ఇదివరకు ఒక యుద్ధంలో అతడు నా ప్రాణాలు కాపాడాడు అతడు నాప్రాణదాత అటువంటి రణధీర్ ని ఏవిధంగా కాపాడటమా అని ఆలోచిస్తున్నాను సలీమా! అతడు అలసిపోయి ఉన్న సమయంలో ఏమరుపాటుగా మన సైనికులు బంధించారు" అన్నాడు ప్రదీప్ విచారంగా

"జైలు తాళంచెవులు తమవద్దనే ఉన్నాయికదా, రెండోకంటివాడికి తెలియకుండా మీ స్నేహితుని విడుదల చెయ్యకూడదూ?"అన్నది సలీమా

"అది ధర్మంకాదు సలీమా! ప్రభువుకి ద్రోహం చెయ్యడమా? నేను ఎన్నటికీ అలా చేయలేను కాకపోతే రణధీర్ తోపాటు నా ప్రాణాన్ని అయినా విడుస్తాను కాని ప్రభువుకి ద్రోహం చెయ్యలేను" అన్నాడు ప్రదీప్ తెల్లవారగానే ప్రదీప్ గుడారంలోకి ఒకసైనికుడు వచ్చి "హుజూర్, రణధీర్ చెరసాల నుంచి తప్పించుకుపోయాడు తమర్ని ఉన్నపళంగా హాజరు కావలసిందిగా సర్కార్ ఆజ్ఞ"అని చెప్పాడు

ప్రదీప్ ఆలోచించసాగాడు తన బాధ చూసి సహించలేక సలీమా రణధీర్ ని విడిపించి ఉంటుంది లేకపోతే యింకెవరికీ ఈ సంగతి తెలియదే ఇది తప్పకుండా సలీమా పనే నని నిశ్చయించుకొని అక్బరువద్దకు వెళ్లాడు

అక్బర్ కోపంగా "రణధీర్ ఎలా తప్పించుకున్నాడు? చెరసాల తాళాలు నీ వద్దనేకదా ఉన్నవి?" అని ప్రశ్నించాడు ప్రదీప్ ని

"హుజూర్! క్షమించండి నేనే రణధీర్ ని విడుదల చేశాను మీ యిష్టంవచ్చిన శిక్ష విధించండి" అని సవినయంగా విన్నవించాడు ప్రదీప్

సలీమా వెంటనే పరుగెత్తుకొనివచ్చి "హుజూర్, నేనూ విడుదలచేసింది నేనూ ద్రోహిని" అన్నది

"నాసమక్షంలోనే అసత్యాలా? అల్లాసాక్షిగా నిజం చెప్పండి ఎవరు విడుదలచేశారో?"అన్నాడుఅక్బర్, ప్రదీప్, సలీమా ఇద్దరూ మాట్లాడలేకపోయినారు భర్త విడిపించి ఉంటాడనుకొని ఆయనకి శిక్ష తప్పించడానికి సలీమా అసత్యమాడింది నిజానికి ఆమె రణధీర్ ని విడిపించనేలేదు

రణధీర్ విడిపించలేదని, భార్యకు శిక్షపడకుండా ఆనేరం తనపై పెట్టుకున్నాడని తెలిసిందే కదా! అప్పుడు అక్బరు చిరునవ్వు నవ్వుతూ చెప్పాడు "ప్రదీప్! రాత్రి నేను నీవు అన్నమాటలు విన్నాను నీసంతోషంకోసం రణధీర్ ని నేనే విడిచిపెట్టాను ఒకరిపై శిక్ష తప్పించటానికి మరొకరుగా మీరుచేసిన త్యాగం గొప్పది"

అక్బరు జరిగినదంతా సభికులకి చెప్పాడు అందరూ ఆదంపతులను ప్రశంసించారు ★

---

అలారం గడియారాలు తయారుచేసే కంపెనీ యజమాని ఇంట్లో రాత్రి రెండు గంటల వేళ టెలిఫోన్ మ్రోగింది ఆయన విసుక్కుంటూ లేచి రిసీవరు తీసి "ఎవరు?" అని అడిగాడు

"అలారం గడియారాలు తయారుచేసే కంపెనీ యజమానులు మీరేనా?"

"అవును ఏం కావాలి?"

"మరేమీలేదు మీ కంపెనీ గడియారం ఒకటి మా యింట్లో ఉన్నది అలారం చచ్చేటట్లు మోగుతున్నది నిద్రమేలుకొని రావటానికి మీ అలారం బాగా ఉపయోగిస్తుంది"

"ఈ సంగతి చెప్పటానికేనా రాత్రి రెండుగంటలకు నాకు ఫోన్ చేశారు?"

"రాత్రి రెండయిందంటారా? నేను అలారం అయిదుగంటలకు పెట్టాను ఇప్పుడు మోగితే ఒకవేళ అయిదు అయిందేమో అనుకున్నాను లెండి"

— ఎ. ధనంజయపాత్రో, బరంపురం

---